ఎన్వీ రఘువీర్ ప్రతాప్ సంపాదకత్వంలో

# అపురూపం



ధర్మకేతనం సాహిత్య కళాపీఠం., హైదరాబాద్

# ప్లీజ్!

శైశము నుండి అమాంతం
కౌమారాన్నందినట్టు
బాల్యాన్ని చులకనగా చూస్తారేం
భయపెట్టి జ్వరాలు తెప్పిస్తారేం
మనిషికి శ్రద్ధ, సబూరి అవసరమన్న
బాబాపై భక్తి కురిపిస్తూ
మాపై కాసింత ఓపిక కనబరచరేం
లేత చర్మాలపై వేళ్ళ ముద్రలు
బడితె వాతలు రాక్షసత్వానికి ప్రతీకని
తెలిసికూడా... పైశాచికత్వం వైపే మొగ్గుతారేం
పుస్తకాల్లో నెమలీకలు దాచుకోవడం
నేస్తాలతో కట్టిన కమ్మని దోస్తీలు
హరివిల్లు చుట్టిన అందమైన బాల్యాన్ని
తల్చుకుని...తల్చుకుని మరీ మురిసి పోతుంటారే
మాకు మాత్రం అది అందని ద్రాక్షని చేస్తారేం
బాలకూలీల్లా పుస్తకాల మూటలు మోస్తూ
బడి బంధిఖానాలో బాల్యం శూన్యం అవుతోంది
ప్లీజ్ మమ్మల్ని అర్ధం చేసుకోండి
అనుగ్రహించండి!
కాసేపన్నా స్వేచ్ఛా సీతాకోకచిలుకలవనివ్వండి!





ప్రతాప
వెంకటసుబ్బారాయుడు
సికింద్రాబాద్.
సెల్ నెం : 9849036088.